క్లుప్తంగా

'కోటంక'లో ప్రత్యేక పూజలు


అలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

గార్లదిన్నె: మండలంలోని కోటంక కొండల్లో వెలసిన గుంటి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ప్రధాన అర్చకుడు రామాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

తాడిపత్రిటౌన్: పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో ఆదివారం మార్షల్ ఆర్ట్ జపాన్ షటోరియో కరాటే జూడో ట్రెనింగ్ విద్యార్థులకు ఏపీ జనరల్ సెక్రటరీ ప్రభాకర్, హసీనా మాస్టర్ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కాంపిటీషన్ నిర్వహించారు. కాంపిటీషన్‌లో దాదాపు 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ నెల 14న జూడో పోటీలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ శ్రీనివాసులరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఐ బాధ్యతల స్వీకరణ


సీఐ యుగంధర్

పామిడి: పట్టణ పోలీస్ స్టేషన్ సీఐగా యుగంధర్ శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ రాజశేఖర్‌రెడ్డి వీఆర్‌కు పంపారు. ఆయన స్థానంలో పుట్టపర్తి వీఆర్ నుంచి యుగంధర్ ఇక్కడకు సీఐగా బదిలీపై వచ్చారు. ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. నూతన సీఐకి పలు రాజకీయ, ప్రజాసంఘాల నేతలు కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతించారు.

బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీతకు సన్మానం


బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత నీలం ప్రిస్కిల్లా దంపతులను సన్మానిస్తున్న దృశ్యం


పామిడి: పట్టణ సీఎస్ఐ చర్చిలో ఆదివారం ఆరాధన అనంతరం చర్చి ఆధ్వర్యంలో ఇటీవల ఎస్‌ఏ–తెలుగు బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత నీలం ప్రిస్కిల్లాను ఘనంగా సన్మానించారు. పరదేశి రత్నరాజు, ప్రిస్కిల్లా దంపతులకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. పాస్టర్ రెవరెండ్ బీ విశ్వమోహన్, చర్చి సభ్యులు పాల్గొన్నారు.

అనాథ విద్యార్థులకు అల్పాహారం


అల్పాహారం తింటున్న అనాథ విద్యార్థులు

తాడిపత్రి రూరల్: మండలంలోని అవులతిప్పాయపల్లి వద్ద ఉన్న భగవాన్ రమణ మహర్షి ఆశ్రమంలో 140 అనాథ విద్యార్థులకు ఆదివారం కండెక్టర్ బండారు తీరన్న, మనోహరమ్మ దంపతులు అల్పాహారం అందచేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రైల్వే గేట్‌ను ఢీకొట్టిన ఆటో


ఆటో ఢీకొనడంతో విరిగి పోయిన రైల్వే గేట్

గార్లదిన్నె: మండల కేంద్రంలోని డ్యాం రోడ్డులో రైల్వే గేట్‌ను ఆదివారం ఆటో ఢీకొన్న సంఘ టన చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. మర్తాడు వైపు నుంచి ఆటో గార్లదిన్నెలోకి వెళ్తుండగా రైల్వే అధికారులు గేట్ వేసేందుకు సైరన్ మొగించారు.ఆ సమయంలో ఆటో డ్రైవర్ వేగంగా ఆటో నడుపుకుంటూ రైల్వే గేట్ దాటే ప్రయత్నం చేశాడు. ఒక వైపు గేట్ దాటుకున్నా.. రెండో వైపు ఉన్న గేట్ కిందకు దింపడంతో ఆటో రైల్వే గేట్‌ను ఢీకొట్టింది.దీంతో రైల్వే గేట్ విరిగి పోయింది. వెంటనే రైల్వే గేట్ సిబ్బంది తాత్కాలిక గేట్ వేశారు.

మద్యం విక్రేత అరెస్ట్

యాడికి: మండలకేంద్రంలోని కుంటవీదిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న శ్రీరంగ అనే వ్యక్తిని శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుంచి 20 మద్యం (క్వార్టర్)సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా

- వాడవాడలా వినాయక చవితి వేడుకలు
- వివిధ రూపాల్లో కొలువుదీరిన గణనాథుడి విగ్రహాలు
- మండపాల వద్ద అంబరాన్నంటిన సంబరాలు


సాక్షి నెట్‌వర్క్: తాడిపత్రి, గుంతకల్లు, శింగనమల నియోజకవర్గాల్లో వినాయక చవితి వేడుకలు అంబరాన్నంటాయి. ఉత్సవ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో శనివారం వాడవాడలా గణపతి విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆయా మండపాల వద్ద నిర్వాహకులు అన్నదానం చేపట్టారు. భక్తులు వినాయక విగ్రహాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. విగ్రహాల వద్ద అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.


గుంతకల్లు మండలం కసాపురం దేవస్థానంలో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్న దృశ్యం


కసాపురంలో నెట్టికంటి ఆంజనేయస్వామి రూపంలో..


పామిడిలో రాముడి అలంకరణలో ఉన్న గణపతిని దర్శించుకుంటున్న కలెక్టర్ వినోద్‌కుమార్


గుంతకల్లులో కన్యకాపరమేశ్వరి ఆలయంలో గణనాథుడికి పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని


పెద్దవడుగూరులో కొలువుదీరిన గణనాథుడు


తాడిపత్రిలో ప్రత్యేక ఆకర్షణగా కాంతారా వినాయకుడు


గుత్తి ఆర్‌ఎస్ రైల్వే బుకింగ్ కార్యాలయం వద్ద నెమలీకల గణేశుడు


గుత్తిలోని నాగుల కట్ట వద్ద ఢమరుకం వినాయకుడు


పుట్లూరు చెరువుకట్ట సమీపంలో అలంకరణలో వినాయక విగ్రహం


యల్లనూరు మండలం చింతకాయమందలో..


గుంతకల్లులో రెడ్డి సంఘం ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి పూజలు చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి


గార్లదిన్నె మండలం యర్రగుంట్లలో..


బీకేఎస్‌లో పర్యావరణ వినాయకుడు


పామిడిలో లాల్‌బాగ్‌చా రాజా ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో..


తాడిపత్రిలో పూజలందుకుంటున్న స్టీలు సామగ్రి గణనాథుడు


శింగనమల రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం


తాడిపత్రి మండలం సజ్జలదిన్నెలో..


తాడిపత్రి పట్టణంలో పర్యావరణ విఘ్నేశ్వరుడు


తాడిపత్రి పట్టణంలో కాణిపాకం గణనాథుడు


పెద్దవడుగూరులోని కాయలగేరి వద్ద కొలువుదీరిన గణపతి


పెద్దవడుగూరులోని ఆర్టీటీ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం


పామిడిలోని సీఎస్ఐ చర్చి వీధిలో గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలోని వినాయక ప్రతిమ


గుంతకల్లు ఆర్‌అండ్‌బీ రోడ్డులో ఏర్పాటు చేసిన గణనాథుడు


గుంతకల్లులోని కథలగేరిలో కొలువుదీరిన గణనాథుడు


గుత్తిలోని రెడ్డి స్ట్రీట్‌లో చంద్ర వంక వినాయకుడు


గుత్తిలోని వాసవీ బజారులో పెద్ద వినాయకుడు


బీకేఎస్ మండలం దయ్యాలకుంటపల్లిలో స్టీల్ సామాన్ల అలంకరణలో వినాయకుడు

గణేష్ నిమజ్జనానికి సహకరించండి


గుంతకల్లులో వినాయక ఘాట్ వద్ద ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న డీఎస్పీ శివభాస్కర్ రెడ్డి, సీఐలు


తాడిపత్రి మండలం ఊరుచింతల గ్రామంలో మాట్లాడుతున్న సీఐ శివగంగాధర్‌రెడ్డి

గుంతకల్లుటౌన్: వినాయక నిమజ్జనం ఊరేగింపు కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని గుంతకల్లు డీఎస్పీ శివభాస్కర్ రెడ్డి కోరారు. ఆదివారం డీఎస్పీ, వన్‌టౌన్, టూటౌన్, రూరల్ సీఐలు మనోహర్, మస్తాన్, మహేశ్వర్‌రెడ్డి తదితరులు గణేష్ నిమజ్జనం ఊరేగింపు రూట్ మ్యాప్, వినాయక ఘాట్‌ను పరిశీలించారు. వారు మాట్లాడుతూ సోమవారం గణేష్ నిమజ్జనం జరుగనున్న నేపథ్యంలో వినాయక మండపాల నిర్వాహకులు నిర్దేశిత సమయానికి రైల్వే గ్రౌండ్‌కు చేరుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. భారీ వాహనాలను పట్టణంలోనికి అనుమతించకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గణేష్ ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠినచర్యలు

తాడిపత్రి రూరల్: గణేష్ ఉత్సవాల నేపథ్యంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని అప్‌గ్రేడ్ రూరల్ సీఐ శివగంగాధర్‌రెడ్డి హెచ్చరించారు. మండలంలోని ఊరుచింతల, ఆలూరు, సజ్జలదిన్నె, గంగాదేవిపల్లి, చుక్కలూరు, పులిప్రొద్దుటూరు తదితర గ్రామాల్లో ఆదివారం ఆయన పర్యటించారు. గణేష్ మండపాల వద్దకు వెళ్లి నిర్వాహకులతో మాట్లాడారు. గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకుని శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు.

ఘర్షణలో ఒకరిపై కేసు

గార్లదిన్నె: మండలంలోని కోటంకలో ఘర్షణ కేసులో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ గౌస్ మహమ్మద్ బాషా తెలిపారు. ఆదివారం ఎస్‌ఐ మాట్లాడుతూ గ్రామానికి చెందిన పరమేశ్వరరెడ్డి ద్వి చక్ర వాహనంలో వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన శ్రీనివాసుల రెడ్డి అవమానించాడన్నారు. అనంతరం పొలంలో ఉన్న శ్రీనివాసుల రెడ్డిపై పరమేశ్వరరెడ్డి కట్టెతో దాడి చేశారన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పరమేశ్వర రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

పెట్రోల్ బంక్‌లో చోరీ

గుత్తి: పట్టణ శివారులోని గేట్స్ ఇంజనీరింగ్ కాలేజీ సమీపంలో ఉన్న శ్రీరామ పరమేశ్వరయ్య పెట్రోల్ బంక్‌లో శనివారం తెల్లవారు జామున చోరీ జరిగింది. ఒక దొంగ పెట్రోల్ బంక్‌లోకి చొరబడి క్యాష్ బ్యాక్స్‌లో ఉన్న రూ.8,400 నగదు ఎత్తుకెళ్లినట్లు సీసీ కెమెరాలో స్పష్టంగా రికార్డయింది. పెట్రోల్ బంక్ నిర్వాహకుడు పవన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

జూదరుల అరెస్ట్

పుట్లూరు: మండలంలోని గరుగుచింతపల్లి సమీపంలోని జూద కేంద్రంపై ఆదివారం దాడి చేసినట్లు ఎస్‌ఐ హేమాద్రి తెలిపారు. ఈ సందర్భంగా నలుగురు జూదరులను అరెస్ట్ చేశామన్నారు. నిందితుల నుంచి రూ.2340 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఆస్పత్రికి వాటర్ ఫ్రీజర్ వితరణ

తాడిపత్రిటౌన్: పట్టణంలోని ప్రభుత్వాస్పత్రికి ఆదివారం దిమ్మగుడి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థ చైర్మన్ చిట్టెం క్రిష్టారెడ్డి వాటర్ ఫ్రీజర్ వితరణ చేశారు. రోగులు బాలింతలకు అవసరమైన చల్లటి, వేడి నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని వాటర్ ఫ్రీజర్ అందజేశామని ఆయన తెలిపారు.

తండాలో ఉచిత వైద్య శిబిరం

గుంతకల్లు రూరల్: నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని గుండాల తండాలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ట్రస్టు ప్రెసిడెంట్ వెంకటాచలపతి, చైర్మన్ నారాయణ నాయక్, వైస్ ప్రెసిడెంట్ వెంకటరమణానాయక్, సభ్యులు పాల్గొన్నారు.

రేపటి నుంచి 'పొలం పిలుస్తోంది'

యల్లనూరు: 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని ప్రతి మంగళ, బుధవారాల్లో నిర్వహిస్తామని ఏఓ రామకృష్ణ ఆదివారం తెలిపారు. పల్లెల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి రైతు సమస్యలను తెలుసుకుంటామన్నారు. ఈనెల 10న నుంచి వేములపల్లి, తిరుమలాపురం, 11న చిలమకూరు, బొప్పేపల్లి, 17న బుక్కాపురం,తిమ్మంపల్లి, 18న గొడ్డుమర్రి, దంతలపల్లి, 24న కల్లూరు, గడ్డంవారిపల్లి, 25వ తేదీ మేడికుర్తి, పెద్దమల్లేపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

సత్యసాయి కార్మికుల బైక్ ర్యాలీ


కల్లూరులో బైక్ ర్యాలీ చేస్తున్న సత్యసాయి తాగునీటి పథకం కార్మికులు

గార్లదిన్నె: మండలంలోని కల్లూరులో ఆదివారం సత్యసాయి తాగునీటి పథకం కార్మికులు 18వ రోజు నిరవధిక సమ్మె చేశారు.ఈ సందర్భంగా కార్మికులు కల్లూరులో సత్యసాయి పంపు హౌస్ వద్ద నుంచి గ్రామంలోకి ద్విచక్రవాహనంలో ర్యాలీ చేశారు. వారు మాట్లాడుతూ ఆరు నెలల నుంచి జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పండుగ పూట కూడా పస్తులుండాల్సి వచ్చిందన్నారు. వెంటనే కార్మికులకు జీతాలు అందించాలన్నారు. కార్మికులు నాగభూషణం, బాషా, మల్లరాయుడు, శ్రీనివాసులు, నాగవర్ధనం, సాంబశివ, ప్రసాద్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

గార్లదిన్నె: మండలంలోని పెనకచెర్లకు చెందిన ఓ మహిళ అదృశ్యమైనట్లు ఎస్‌ఐ గౌస్ మహమ్మద్ బాషా తెలిపారు. ఆదివారం ఎస్‌ఐ మాట్లాడుతూ గ్రామానికి చెందిన వివాహిత అనిత ఈనెల 5న భర్త నరేష్‌తో గొడవపడి ఇంటి నుంచి బయటికి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు పలుచోట్ల గాలించినా ఆమె ఆచూకీ లభ్యం కాకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

ఘనంగా 'యూత్ రిట్రీట్'

పామిడి: పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో శనివారం యూత్ రిట్రీట్ ఆరాధన ఘనంగా నిర్వహించారు. పాస్టర్ రెవరెండ్ బీ విశ్వమోహన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ ఆరాధనలో యూ మినిస్ట్రీ పరిచారకురాలు అడ్వకేట్ శ్రీలత ప్రసంగించారు. యెహోవా యందు భయభక్తులు కలిగి ఉండుట చెడుతనాన్ని విసర్జించుటయే అన్నారు. ఈసందర్భంగా యువత ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో చర్చి సభ్యులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని చర్చీలలో ఆదివారం ఆరాధనోత్సవం ఘనంగా నిర్వహించారు. పామిడి పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో నిర్వహించిన కార్యక్రమంలో పాస్టర్ రెవరెండ్ బీ విశ్వమోహన్ మాట్లాడారు.